# తెలుగుదేశంలో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి (దొరబాబు) తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. గురువారం సామర్లకోట మండలం అచ్చంపేట క్యాంప్ కార్యాలయం నందు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప దొరబాబుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి నాయకులువెంకట అప్పారావు చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిమ్మకాయల చినరాజప్ప తిరిగి విజయ సాధిస్తారని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ పాలన అస్తవ్యస్తంగా తయారైందని దీని కారణంగానే వైయస్సార్ పార్టీ నుంచి తిరిగి తన పునర్జన్మ పార్టీ అయినా తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సందర్భంగా తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన నుండి ప్రజలు విముక్తి కలిగించడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. పెద్దాపురం నియోజక వర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమితో హ్యాట్రిక్ సాధించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మల రామస్వామి తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మకాయల రంగనాథ్ రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.




17వ వసంతం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,5 ఏప్రిల్ 2024




# వాడపల్లి వెంకన్న సన్నిధిలో..

# అర్చకుల దందా



- పళ్ళెం పైన పళ్ళేలతో అశేష భక్తులకు శరగోపం
- డబ్బున్నవారి సేవలో తరిస్తున్నారు
- అర్చకత్వం మాటున 'దందాలు' చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు
- స్థిరవారం గుట్టలు గుట్టలుగా స్వయంభూ వెంకన్న వెనుక కాసుల పంట
- బస్తాలు బస్తాలుగా విఐపి భక్తుల కొబ్బరి చిప్పల మాటున ఈ కానుకలు తరలింపు
- తతంగాన్ని చిత్రీకరించే సీసీ కెమెరాలు పనిచేయవు
- ఉపకమీషనర్‌కి వారం వారం లక్షల్లో ముడుపులు
- అర్చక దందాపై విజిలెన్స్ ఎస్పీ నజర్



భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయి.. భక్తులకు దీవెనలు అందించే చేతులే అక్రమాలకు పాల్పడుతున్నాయి.. వెంకన్న సేవలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాల్సినవారు కేవలం డబ్బున్న, పళ్ళెంలో డబ్బులు వేసినవారి సేవలోనే తరిస్తున్నారు. వెంకన్న ఆలయంలో యధేచ్ఛగా నాలుగు చోట్ల పళ్ళేలు ఏర్పాటు చేసి..అర్చకత్వం మాటున దందాలు చేస్తూ అందినకాడికి దండుకుంటు న్నారు. సామాన్య భక్తులు తమ కోర్కెలు తీరాలని ఎంతో భక్తితో 11 ప్రదిక్షణ తిరిగి రూ.200 టికెట్ కొని దర్శనానికి వచ్చినా.. పళ్ళెంలో డబ్బులు పడితేనే శఠగోపం తలమీదకి వస్తుంది. లేకపోతే పురుగుని చూసినట్లు చూస్తూ... జరుగు జరుగు అంటూ



పళ్ళెం కింద పళ్ళెం శరగోపం

ఎర్రచందనకొయ్యలో వెలసిన 'స్వయంభూక్షేత్రం'వాడపల్లిశ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం... శ్రీవేంకటేశ్వరస్వామివారిని 'కళ్యాణవేంకటేశ్వరుడు' అని కూడాపిలుస్తారు.శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనం ఏడు శనివారాల వ్రతం ఏడేడు జన్మల పుణ్యఫలంగా భక్తజనం చెబుతారు...కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి..అటువంటి కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకన్న సన్నిధిలో అర్చకుల లీలలు,దందాఅంతాఇంత... అన్నిఇన్నికావు. అంతరాలయంలో అర్చకులు ఇత్తడి ప్లేట్లతో కానుకలను స్వీకరిస్తూ భక్తులను నిలువ దోపిడీ చేస్తూ దేవునికి, భక్తులకు శఠగోపం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వారు అర్చకులు... వాడపల్లి వెంకన్న సన్నిధిలో లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోర్కెలు తీరేలా వెంకన్న సేవలో తరిస్తుంటారు. అయితే వారి ప్రస్తుత చర్యలు

గెంటేస్తున్న పరిస్థితి. ఇలా కానుకలను పక్కదారి పట్టిస్తున్నారు. భక్తులు పళ్ళాల్లో వేసే కానుకలు స్వయంభూ వెంకన్న వెనుక గుట్టలు గుట్టలుగా పోస్తారు. స్థిరవారం విఐపి భక్తులు ఇచ్చే కొబ్బరికాయల చిప్పల మాటున బస్తాలలో అర్చకులు లక్షలాది రూపాయల కానుకలు తరలిస్తున్నారు. ఈ తతంగాన్ని చిత్రీకరించే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం.. ఉపకమిషనర్‌కి వారం వారం కానుకల్లో లక్షలాదిగా వాటాలు వెళ్ళడంతో ఈ దందా సాగుతుంది.. వాడపల్లి వెంకన్న సన్నిధిలో అర్చకత్వం మాటున సాగుతున్న దందాపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..



భక్తుల కానుక హుండీలు

# ఓటు హక్కు జన్మ హక్కు

-రేఖపల్లి ర్యాలీలో పీ.ఓ.కావూరి చైతన్య..
-తహాశీల్ధార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** ఓటుహక్కు జన్మహక్కుని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు, ఓటుతోనే పరిపాలన అందిస్తున్నారని ,ఐ.టి.డి.ఏ.పీ.ఓ, కావూరి చైతన్య,తహాశీల్ధార్& ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలియజేశారు.ఈ సందర్భం గాఓటర్లుసేఫ్అవగాహాన కార్యక్రమం, రేఖపల్లి క్రికెట్ క్రీడా మైదానంలో ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూఓటు హాక్కును వినియోగించుకొనేలా తూచ తప్పకుండా పోలింగ్ కేంద్రాలకురావాలనికోరారు.క్రిందిస్థాయి, అధికారులు, సిబ్బంది సమన్వయంతోపనిచేసి100%ఓటు నమోదుకు కృషి చేయాలని సూచించారు.ఈర్యాలీఅందరినీ ఆకట్టుకుంది ఈఓటుసేఫ్ ర్యాలీ కార్యక్రమంలో వరరామచంద్రాపురం, ఎస్సై కెనాగరాజు,ఎస్సై రాధాకృష్ణ, ఆర్.ఐ,రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రవ్వారామయ్య ,ఐ.సి.డి.ఎస్,విద్యా,వైద్యశాఖ,అధికారులురూట్ఆఫీసర్స్, బి.ఎల్.ఓ.లు,విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఎంపీ అభ్యర్థి సునీల్ సుడిగాలి పర్యటన



**రౌతులపూడి, మేజర్‌న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చెలమలశెట్టి సునీల్ రౌతులపూడిలో సుడిగాలి పర్యటన చేశారు. గంగవరం గ్రామ శివార్లు వెలిసిన శివాలయం అభివృద్ధికి నా వంతు సహకారం చేస్తానన్నారు. గంగవరం గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. రోడ్లు మంచినీరు, విద్య వైద్య అన్ని రంగాలలో ప్రజల జీవనస్థితి అభివృద్ధి చెందేలాగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అంతేకాకుండా చుట్టుపక్క గ్రామాల ప్రజలకు అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేస్తానన్నారు.రానున్న కాలంలో గంగవరం గ్రామాన్ని పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దుతానన్నారు.అలాగే ములగపూడి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ కాపరపు అప్పారావు రాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ప్రజలు అయినకు బ్రహ్మరథం పట్టారు.మండల గ్రామాల్లోని వైఎస్ఆర్సిపి నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. విజయం సాధించిన తర్వాత మరల మీ అందరి ఆశీర్వాదాలకు మీ ముందు ఉంటానని అన్నారు ఎమ్మెల్యే,ఎంపీ ఓట్లు రెండు వైఎస్ఆర్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు.వైఎస్ఆర్ సిపీ నాయకులు వరుపుల సూరిబాబు, వాసిరెడ్డి జమీలు, లవడు శ్రీను,భారీ స్థాయిలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ తుక్కుతుక్కవ్వాలి..

- ఫ్యాన్‌ను చెత్తలో పారవేసే సమయం ఆసన్నమయ్యింది - దొంగల నాయకుడు జగన్..రాష్ట్రంలో గజదొంగలు పడ్డారు - ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు సాకారం చేస్తా
- నల్లజర్ల బహిరంగ సభలో తెదేపా అధినేత చంద్రబాబు



**గోపాలపురం,మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్‌లో మే నెల 13వ తేదీన జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌ను తుక్కుతుక్కు చెయ్యాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్టన్ని సర్వనాశనం చేసి ఏమీ తెలియని నంగనాచిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒక్కో సిద్ధం మీటింగ్‌కు 1500 బస్సులు పెడుతున్నారు..వీళ్ల అబ్బసొమ్మా.. ఆంధ్రప్రదేశ్ వీళ్ల తాతజాగీరాఅని ప్రశ్నించారు. పెన్షన్ ఇవ్వమని చెబుతున్నారు. పెన్షన్ ఏమన్నా వీళ్ల అబ్బ సొత్తా అన్ని ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో గురువారం రాత్రి నిర్వహించిన భహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు. ఇది మల్టీపర్పస్ ప్రాజెక్టు. రాష్ట్ర విభజనలో పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. కానీ 7 ముంపు గ్రామాలు మాత్రం తెలంగాణలో ఉన్నాయి. అప్పట్లో 7 మండలాలను ఆంధ్రలో కలిపితేనే ప్రమాణస్వీకారం చేస్తానని..లేకపోతే చెయ్యనని ప్రధాని నరేంద్రమోదికి స్పష్టం చేశారు. దీంతో ప్రధాని 7 మండలాలను ఆంధ్రాలో కలపడం జరిగిందని గుర్తుచేశారు. ఈ రోజు పోలవరం అనే మాట లేకుండా చేశాడని విమర్శించారు. తానే ముఖ్యమంత్రిగా ఉండగా 28 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. 82సార్లు వర్చువల్‌గా సమీక్ష నిర్వహించాను. 414 రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తిచేశాను. 72శాతం పనులు పూర్తిచేశాను. రూ.11,600కోట్లు ఖర్చుచేశాను. ఈ ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టు పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మీరే గమనించాలని కోరారు. తొలుత 2020 పూర్తిచేస్తానని చెప్పాడు. తర్వాత 2022 అన్నాడు. ఇప్పుడు ఎప్పుడు పూర్తిచేస్తాడో చెప్పలేని పరిస్థితితో జగన్ ఉన్నాడని ఎద్దేవా చేశారు.

**- ఎస్సీలకు న్యాయం జరిగిందా...? ..**ఎస్సీల గొంతు కోశాడు జగన్.. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఏం చేస్తున్నాడో చెప్పే పరిస్థితిలో జగన్ లేదని అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీల కోసం 23 పథకాలు తీసుకువచ్చాను. 5ఏళ్లలో 28 వేల కోట్లు ఎస్సీల కోసం ఖర్చుచేశానని తెలిపారు. దళితులను భూస్వాములను చేయాలని రూ.5లక్షలు, రూ.10లక్షలు పెట్టి భూములు కొని ఇచ్చానని చెప్పారు. జగన్ ఒక్క ఎకరం భూమి అయినా దళితులకు కొని ఇచ్చాడా అని ప్రశ్నించారు. బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లు రద్దు చేశాడు. విదేశీ విద్యను రద్దు చేశాడు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా విదేశీ విద్యకు ఒక్కో దళిత విద్యార్థికి రూ.15లక్షల కేటాయించి అనేక మందిని చదివించానని చెప్పారు. కేంద్ర రాయితీలన్నీ జగన్ రద్దు చేశాడు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలు కార్‌డ్రైవర్లుగా ఉండకూడదని కార్లకు ఓనర్‌లు కావాలని ఇన్నోవా కార్లు కొని ఇచ్చాను. ఆ పథకం కూడా జగన్ తీసివేశాడు. ఎస్సీ యువకుణ్ణి వైసీపీ నాయకుడు అనంతబాబు హత్యచేస్తే ..దీనిపై జగన్ ఒక్క మాటకూడా మాట్లాడలేదు అని ఆరోపించారు. జగన్‌కు శవరాజకీయాలు చేయడం అలవాటు.. అందుకే చూడండి శవాన్ని చూసి జగన్ నవ్వుతాడని విమర్శించారు.

**- వెంకటరాజు సాధారణ కుటుంబం నుంచి వచ్చాడు ..** గోపాలపురం నియోజకవర్గంలో తెదేపా నుంచి పోటీ చేస్తున్న మద్దిపాటి వెంకటరాజు ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చాడు..కంప్యూటర్ విద్య పూర్తిచేసి మంచి ఉద్యోగం వదిలిపెట్టి ప్రజలకు సేవ చేయడానికి వచ్చాడు. మంచి విజన్, దూరదృష్టి ఉన్న వ్యక్తి వెంకటరాజు అని అన్నారు. ఎస్సీలకు మంచి జరగాలాంటే వెంకటరాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వెంకట వెంకటరాజు మాట్లాడుతూ చంద్రబాబు తనకు ఓనమాలు రాని సమయంలో దగ్గరకు తీసుకుని అన్నీ నేర్పించి ఈ రోజు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని అన్నారు. కొన్ని సందర్భాల్లో కూలి పనికి కూడా వెళ్లి కుంటుంబానికి అండగా ఉన్న వ్యక్తినని పేదలు, సామాన్యులు, విద్యార్థులు, కూలీలు, వ్యవసాయదారులు ఇలా అందరి కష్టాలు ఎరిగిన వాణ్ణి అని వెంకటరాజు స్పష్టం చేశారు. అధినేత చంద్రబాబు సామాజిక విప్లవ వాది, సమాజం కోసం పోరాడే వ్యక్తి.. పోరాట యోధుడు అని అన్నారు. అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగన్ రాష్టన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారు. జీతాలు ఇవ్వడానికి, పింఛన్లు డబ్బులు లేక రూ.13లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచి వేశాడని ఆరోపించారు. రాష్ట్ర పరిస్థితి బాగుండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మూడు ముక్కలాట

- లక్షల్లో నెలవారీ మామూళ్లు
- ఎన్నికల డ్యూటీ అంటూ పట్టించుకోని పోలీసులు
- ప్రతి నిత్యం కోట్ల రూపాయల్లో జూదం



కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి : మనిషి మనుగడను ప్రశ్నార్థంగా మార్చి జీవితాన్ని నాశనం చేసేది జూదం. ఇందులో మొట్టమొదటిది పేకాట. ముచ్చటగా మూడు ముక్కలాట అని పిలుచుకుంటారు. అయితే పెద్దాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని సామర్లకోట మండలంలో ఓ ప్రముఖ గ్రామంలో ప్రతినిత్యం కోట్ల రూపాయలలో పేకాటలు జరుగుతున్నాయి. వీటికోసం గోదావరి జిల్లాల నుంచే కాదు ఉత్తరాంధ్ర నుంచి కూడా ప్రతినిత్యం వందలాదిమంది పేకాటరాయుళ్లు వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ పేకాట ఆడుతున్న మాట వాస్తవం. పోలీసులకు మామూళ్ళు ఇచ్చేస్తున్నాం. అందుకే మాకు అనుమతి లభించింది .అంటూ ఈ జూదానికి వెళ్తున్న కొందరు బహిరంగంగా వ్యాఖ్యానించడంతో ఏ స్థాయిలో డబ్బులు చేతులు మారుతున్నాయో బహిర్గతం అవుతోంది. పెద్దాపురం డి.ఎస్.పి లలిత కుమారి నీతి నిజాయితీగల అధికారిగా గుర్తింపు పొందారు. కానీ డిఎస్పీ పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ అధికారులు ఎన్నికల డ్యూటీ అంటూ చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జూదంలో లక్షల రూపాయలు పోగొట్టుకుని యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయి. ఈ గ్రామంలో రెండు మూడు చోట్ల ఇళ్ళు తీసుకుని అక్కడే సకల సౌకర్యాలు సమకూర్చారు. డిజిటల్ పేమెంట్లు కూడా ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాదు మందు ముక్క కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు పేకాట రాయుళ్లు స్వయంగా అంగీకరిస్తున్నారు. ఈ స్థాయిలో ఎప్పుడూ ఇక్కడ పేకాట జరగలేదు. వాస్తవానికి ఈ గ్రామానికి పేకాట రాయుళ్ళు, పందెం రాయుళ్ల ఉంటారన్న పేరు ఉంది. కానీ ఈ స్థాయిలో కోట్ల రూపాయల పందాలు జరగడం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. పోలీసులకు తెలిసి కూడా వదిలేస్తున్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు, అదే విధంగా కొందరు కీలక రాజకీయ నాయకులకు కూడా మామూళ్ళు వెళ్తున్నట్లు సమాచారం. కాకినాడ జిల్లా ఎస్ పి సతీష్ కుమార్ పందెం రాయుళ్లపై ఉక్కు పాదం మోపారు. ఎక్కడికక్కడ దాడులు చేయిస్తున్నారు. కానీ అందుకు విరుద్ధంగా సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో జరుగుతున్న పందాలు జనాన్ని నిద్ర పోనివ్వడం లేదు .రాత్రి పగలు వాహనాలు గ్రామంలో హల్చల్ చేస్తున్నాయి. కొందరు మద్యం సేవించి పేకాటలో డబ్బులు పోగొట్టుకునే రోడ్లపై పడిపోతున్నారని కూడా చెబుతున్నారు. ప్రతి ఒక్కరు ఈ పేకాట గురించి చెబుతున్నా పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నది ప్రశ్నార్ధకంగా మారింది. సామర్లకోట పోలీస్ స్టేషన్ కు సంబంధించి గత 15 రోజులుగా సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలిస్తే ఎంతమందిని తీసుకొచ్చారు, తిరిగి వారు ఎప్పుడు బయటకు వెళ్లిపోయారు అనే వాస్తవాలు బయటికి వస్తాయి. డీఎస్పీ నేరుగా ఈ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలిస్తే పందెం రాయుళ్ల వివరాలు బయటకు వస్తాయని ఓ పోలీసు ఉద్యోగి వ్యాఖ్యానించడం విశేషం. ఎన్నికలవేళ కోట్ల రూపాయల్లో పందాలు జరుగుతున్నాయి. అసలు ఈ స్థాయిలో డబ్బులు ఎలా చలామణి అవుతున్నాయి, తనిఖీలు జరగడం లేదా అన్నది కూడా ప్రశ్నార్థకం. పైగా డిజిటల్ పేమెంట్లు జరుగుతున్నాయి. దానిపై దృష్టి పెడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్నారు విద్యావేత్తలు.

# మంచినీటి సదుపాయం మహా పుణ్యప్రదం-చిరంజీవి రెడ్డి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక డైరీ ఫారం రెవెన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మల్టీపర్పస్ పార్కు నందు సుమారు20వేల రూపాయలతో ఏర్పాటు చేసినరక్షితమంచినీటిపథకాన్నిగురువారం లాంఛనంగా ప్రారంభించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు స్వామి అయ్యప్ప లారీ ట్రాన్స్పోర్ట్ అధినేత లంక సాయిబాబు అందరికీ ఉపయోగపడే విధంగా మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయగా లంక సత్య రాధిక లాంచనంగా ప్రారంభించారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పార్కుకి వచ్చే వారందరికీ దాహార్తి తీర్చడానికి ఈపథకంఎంతో ఉపయోగపడుతుందని అందించినందుకు లంక సాయిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వాధ్యక్షులు చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ సేవా రంగంలో సాయిబాబు అనేక కార్యక్రమాలు ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు క్రీడా, విద్య, సేవా రంగాలకు అధిక ప్రాధాన్యతమిస్తూ పాఠశాలలో పలు సేవా కార్యక్రమాల ద్వారా పిల్లలకు ఎంతో మేలు చేస్తున్నారని చెప్పారు వారి ఆర్థిక భాగస్వామ్యం లేకుండాఏసేవాకార్యక్రమాలు నిర్వహించబడవని స్పష్టం చేశారు.కార్యక్రమంలోరెవెన్యూ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎం నాగిరెడ్డి, కోశాధికారి శంకర్, సభ్యులు వెంకట్రావు, పిల్లి సత్తిబాబు, అమీర్, లయన్స్ మాజీ రీజనల్ చైర్పర్సన్ కొవ్వూరి మునిరెడ్డి, కృష్ణారెడ్డి, లంక సురేంద్ర, లంక సుప్రియ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నార్కెడిమిల్లిలో రాజరాజేశ్వరి విగ్రహ ప్రతిష్ట

- పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నార్కెడిమిల్లి గ్రామంలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రాజరాజేశ్వరి ఆలయంలో గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలోఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారి చల్లని చూపులతోగ్రామంమరింతఅభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలోసర్పంచ్‌పాలా నాగేశ్వరరావు, ఎంపీటీసీ పాలా చిన్నవెంకటరమణ, గ్రామపార్టీ ప్రెసిడెంట్ యడ్ల శివరామకృష్ణ, శెట్టిబలిజ సంఘ నాయకులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రన్నకు కృతజ్ఞతలు తెలిపిన వాసిరెడ్డి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పదవి రావడం పట్ల హర్షం



**కాకినాడ/రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం ఎన్నికల శంఖారావం పర్యటనలో భాగంగా విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నాయకులు మాజీ ఎంపీపీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువా కప్పి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో కార్యదర్శిగా పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అత్యంత వైభవంగా జరిగిన నాగశిల ప్రతిష్ఠ కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో గాంధీనగర్ రైతు బజారు వద్ద వేంచెసి ఉన్న శ్రీ దుర్గాదేవి మందిరంలో నూతనంగా శ్రీ నాగేంద్ర స్వామివారి (నాగశిల) ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది, గురువారం దశమి, ఉదయం 9:10 లకు దండు మహంతి అయ్య వెంకటేష్, వాగ్దేవి దంపతులు ఈ ప్రతిష్ఠ హెూమం అనంతరం నిర్వహించారు. ఆలయ ప్రదాన అర్చకులు శేషు, మాట్లాడుతూ అమ్మవారి ఆలయం ప్రతిష్ఠించిన నాగేంద్రస్వామివారికి పూజలు చేయడం వల్ల చదువుకొనే పిల్లలకు మంచి విధ్యాబుద్దులు, పెళ్ళి కాని వారికి వివాహ యోగం, పిల్లలు లేనివారికి సంతాన యోగం కలుగుతుందని, కనుక అందుబాటులో ఉన్న యావన్మంది భక్తులు అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈ నాగేంద్ర స్వామిని దర్శించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండు మహంతి లక్ష్మణరావు (ఎల్.ఆర్.) ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శవరాజకీయాలకు పెట్టింది పేరు సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి

## - ప్రజాగళంలో చంద్రబాబు నాయుడు ధ్వజం




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** శవరాజకీయాలకు పెట్టింది పేరు సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. ప్రజాగళం పేరిట బహిరంగ సభలు నిర్వహిస్తున్న చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో విజయ విహార్ సెంటర్లో గురువారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికలలో తండ్రి మరణాన్ని అడ్డుపెట్టుకొని తండ్రి లేని బిడ్డని సానుభూతినిపొందబోయారని విమర్శించారు. 2019 ఎన్నికల్లో బాబాయ్ శవాన్ని ఉపయోగించుకొని ఎన్నికలలో లబ్ధి పొందారన్నారు. ఈసారి ఎన్నికల్లో కూడా శవ రాజకీయాలను చేస్తున్నారని దుయ్యబట్టారు. తన తండ్రిని రిలయన్స్ సంస్థ చంపించినదని చెప్పే నీ పెద్దమనిషి అదే సంస్థకు ఎంపీ పదవి కట్టబెట్టిన ఘనుడు జగనని విమర్శించారు. ఈ ఎన్నికలలో మరో శవం కోసం వెతుకుతున్నాడని పేర్కొన్నారు. వైసిపి పార్టీ డిఎన్ఎ లోనే రక్త చరిత్ర ఉందని ఈ విషయాన్ని ఇప్పుడు జగన్ చెల్లెల్లే బయట పెట్టారని ఆయన చెప్పుకొచ్చారు. వాలంటీర్ల వ్యవస్థకు తాను వ్యతిరేకం కాదని కాకపోతే ఏ రాజకీయ పార్టీకి వత్తాసుగా ఉండరాదు అన్నది తన అభిమతం అన్నారు. నేను 200 నుంచి 2000 రూపాయలు పెన్షన్ అమలు చేశానని అయితే ఈ దుర్మార్గుడు వచ్చి ఐదు సంవత్సరాలలో 1000 రూపాయలు మాత్రమే పెంచి 3000 పెన్షన్ ఇచ్చిన దుర్మార్గుడు జగన్ అని అన్నారు. అబద్దాలకోరు జగన్ ను ఇంటికి పంపించాలని కోరారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పులపాలు చేసిన జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని కోరారు. రాష్ట్ర సంక్షేమం కోసం పిల్లల భవిష్యత్తు కోసం తాను ఎండనక వాననక సభలు నిర్వహిస్తున్నానన్నారు. జగన్ పాలలో ఇసుక మద్యం, మట్టి మాఫియా చెలరేగి పోయిందన్నారు. నాణ్యతలేని మద్యం వల్ల ఎందరో ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపోయాయన్నారు. ఆ ఉసురు జగన్ ఊరికే వదలదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకంతో తమ కూటమి ముందుకు వెళుతుందని రాబోయే రోజుల్లో దళితులకు పేద మైనార్టీ వర్గాలకు సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మాట్లాడితే జగన్ తాను పేదనని ప్రతిపక్షం పెత్తందారులని అంటున్నారని సిబిఐ ఈడి కలిసి 43 వేల కోట్లు అవినీతి జరిగిందని చార్జిషీటు దాఖలు చేసిందన్నారు. దీన్నిబట్టి పేదలు ఎవరో పెత్తందారులు ఎవరు తెలుస్తుందన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో 50 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా సంపద సృష్టిస్తామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 55 ఏళ్లకే పెన్షన్ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి 15000 చొప్పున తల్లికి వందనం అమలు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన నెల నుంచే 4,000 ఫించను అందజేస్తామన్నారు. జగన్ సింబల్ ఫ్యాన్ ముక్కలైందని ఇప్పుడు గొడ్డలిని అతని పార్టీ సింబల్ గా పెట్టుకోవాలి అని సూచించారు. కొవ్వూరు నియోజకవర్గం ప్రాతినిధ్యం వహించిన హెూంమంత్రి ఆధ్వర్యంలో విపరీతమైన దోపిడీ జరిగిందని అందుకే జగన్ ఆమెను పక్క నియోజవర్గానికి పంపారని విమర్శించారు. కొవ్వూరులో చెత్త గోపాలపురంలో బంగారం అవుతుందా అని విమర్శించారు. గత పుష్కరాల్లో కొవ్వూరు పట్టణాన్ని నియోజవర్గాన్ని తీర్చిదిద్దానని రానున్న పుష్కరాలలో మన ప్రభుత్వం అధికారంలోకి రావడంతోటే కొవ్వూరు నియోజవర్గ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. కొవ్వూరు ఉమ్మడి కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు గెలిపించాలని కొవ్వూరు నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. భూ చట్టంపై న్యాయవాదులు, మేధావులు చట్టాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్నారని వారికి నా మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ చట్టం వల్ల రైతులు,ప్రజలు,సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తాను అధికారంలోకి రావడంతోటే చట్టాన్ని రద్దు చేస్తానని తెలిపారు. ఈ సమావేశానికి వచ్చిన యువతను చూస్తే నాలో ఉత్సాహం పెరిగిందన్నారు. యువత భవిష్యత్తు కోసం కార్యచరణ రూపొందిస్తామన్నారు. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ గోదావరి పై ఉన్న వంతెనల దగ్గరగా ఇసుకను తీయడం ద్వారా గ్రామన్ ఇండియా బ్రిడ్జి కుంగిపోయిన మాట వాస్తవమా కదా అని ప్రశ్నించారు. అంతకుముందు కొవ్వూరు టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణ, టిడిపిసీనియర్ నాయకులు పెండ్యాల అచ్చి బాబు, కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంటమణి రామకృష్ణ కొవ్వూరు జనసేన ఇన్చార్జ్ టీవీరామారావు, టిడిపి పరిశీలకులు గొర్రెల శ్రీధర్, సూరపనేని చిన్ని తదితరులుపాల్గొన్నారు.

# వాలంటీరు విధులకు రాజీనామా



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** వరరామచంద్రావురం మండలం శ్రీరామగిరి పంచాయతీ, చొక్కనపల్లి గ్రామానికి చెందినసోడే చిరంజీవి (తండ్రి )వెంకయ్య.వాలంటీర్ విధుల నుండి 4:4:2024 రోజున స్వేచ్ఛందంగా, ఎవరీ ప్రమేయం లేకుండా తన నిర్ణయాన్ని మీడియాకి గురువారం తెలియపరచడం జరిగిందని వాలంట్రీ సోడే చిరంజీవి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామసచివాలయ వ్యవస్థను తీసుకోనివచ్చి అందులో శాశ్వత ప్రతిపదికన సుమారు 1,32,000వేలమందికి ఉద్యోగ ఉపాధిని కల్పించారని,ఆయన గుర్తుచేశారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా 2,75,000 వేల మందిని నియమించి,ప్రతీ 50 కుటుంబాలకు (ఇళ్లకు),1గ్రామ,వార్డ్ వాలంటీర్నిపెట్టి ప్రతీ పేదవాడికి ఇంటి వద్దకే పాలన తీసుకొని వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయనచెప్పారు. గతంలో చిన్నఅవసరంవచ్చినా సర్టిఫికెట్, కావాలన్నా,పెన్షన్ కావాలన్నా ,ప్రజలుఆఫీసులు చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. ఈ రోజుఈ ప్రభుత్వంవచ్చాక ఈఐదు సంవత్సరాల్లోవాలంటీర్ ఇంటివద్దకే వచ్చి ప్రతీ పేదవాడికి ఇంటికే సర్టిఫికెట్స్,ప్రతీనెలఇంటికే వచ్చిఉదయం ఆరుగంటలకే దోరుతట్టి పెన్షన్ ఇచ్చిన ఘనత భారతదేశచరిత్రలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉందని,ఆయన అన్నారు. రెండవసారి ఈప్రభుత్వం మే కావాలని, ప్రతీపేదవాడికి సంక్షేమం,అభివృద్ధి ,ఇంటివద్దకే మళ్ళీపాలనవస్తుందని అదికథా ప్రభుత్వంఅంటేఅని ఆయన అన్నారు. ప్రతీ పేదవాడికళ్ళలో చిరునవ్వు,ఆనందం, చూడాలన్న లక్ష్యం నెరవేర్చేందుకు నావంతు కృషి చేస్తానని ఆశయాల మేరకే నేను నావాలంటీర్ విధులకు రాజీనామా చేశానని ఆయన తెలిపారు. అలానే రంపచోడవరం నియోజక వర్గంలో మళ్ళీ ఎమ్మెల్యేగా నాగులపల్లి ధనలక్ష్మి, గెలుపుకోసం నా వంతుకృషి చేస్తానని ఈవాలంట్రీ ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం, కట్టుబడి ఉన్నానని అందుకే రాజీనామా చేశానని వెల్లడించారు.

# బాలల ఎదుగుదలకు
# క్రీడలు దోహదపడతాయి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆట,పాటలు లేని బాల్యం పరిపూర్ణమైంది కానందున పిల్లలను ఆరుబయట ఆటలు ఆడేందుకు పెద్దలు ప్రోత్సహించాలని ఫిజియో థెరపీ వైద్యులు డాక్టర్ కే. వెంకటరమణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆడటం, పాడటం అనేది మనిషి సహజమైన స్వభామని, ఇది పిల్లల్లో అధికమని అన్నారు. ఆటలాడటం పట్ల పిల్లలు అమితమైన శ్రద్ధ చూపుతారని అన్నారు. ఆటలు ఆడటం వలన పిల్లలకు ఒత్తిడి ఉండదని, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత కలుగుతుందన్నారు. నేడు పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడటం వలన శారీరక వ్యాయామం లోపించడమే కాకుండా కళ్ళు, మెడ నరాలు, తలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వేధించే అవకాశం ఉందని అన్నారు. దీన్ని అధిగమించడం కోసం పిల్లలను ఉదయం లేదా సాయంత్రం వేళ ఆటలు ఆడించడానికి ప్రోత్సహించాలని వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్నా..
# నిర్వాసితుల బ్రతుకులు మారడంలేదు..



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలం కొండాయిగూడెం గ్రామంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. మడకం పొద్దయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతా రామయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పునాదులు పడిన దగ్గరనుండి ఈ ప్రాంత ప్రజలు వరదల వల్ల ఎన్నో ఇబ్బందులు గురి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయడంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. ఆర్. అండ్ ఆర్, పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నాయని అన్నారు. కాపర్ డామ్ వల్ల కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు వరదల వల్ల అటు వ్యవసాయ పరంగా, ఇటు జీవన పరంగా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేసారు. వరదల వల్ల పంటలు వెయ్యాల్సిన సమయంలో వెయ్యక దిగుబడులు తగ్గి అప్పుల బారిన పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం పరిస్థితి లో పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థికంగా బలహీన పడుతున్నారని గుర్తు చేసారు. గిట్టుబాటు ధర చట్టాన్ని అమలు డిమాండ్ చేసారు. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరగాలంటే సీపీఎం పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు మేకల నాగేశ్వరావు, ఎంపీటీసీ జయసుధ, న్యాయవాది రవితేజ, ఆవుల మురళి, కర్నాటి శ్రీనివాసరావు, ధన్నూరి శ్రీనివాసరావు మహిళా సంఘ నాయకురాలు రమ్య, కారం పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి అగ్రహారం మాజీ సర్పంచ్ ఏలూరు గంగరాజు మృతి



**పెరవలి,మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామ మాజీ సర్పంచ్ ఏలూరు గంగరాజు ఏప్రిల్ నాలుగో తేదీ గురువారం మృతి చెందారు. కొత్తపల్లి అగ్రహారం గ్రామానికి 1994 టు 2000 సంవత్సరం మధ్యకాలంలో సర్పంచ్‌గా పనిచేసిన గంగరాజు గత కొద్దికాలం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తమ ఇంటి వద్ద ఇచ్చారు. మాజీ సర్పంచ్ గంగరాజు మృతి పట్ల కొత్తపల్లి మాజీ సర్పంచు పోతురాజు మాజీ ఎంపిటిసి సత్తిరాజు సీనియర్ నాయకులు బండారు సాయిబాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధిలో..అర్చకుల దందా

**ఉమ్మడి గోదావరి జిల్లాలసూర్య బ్యూరో :** ఎర్రచందన కొయ్యలో వెలసిన 'స్వయంభూ క్షేత్రం' వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం... శ్రీ వేంకటేశ్వరస్వామివారిని 'కళ్యాణ వేంకటేశ్వరుడు' అని కూడా పిలుస్తారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనం ఏడు శనివారాల వ్రతం ఏడేడు జన్మల పుణ్యఫలంగా భక్తజనం చెబుతారు...కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి.. అటువంటి కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకన్న సన్నిధిలో అర్చకుల లీలలు, దందా అంతా ఇంత...అన్ని ఇన్ని కావు. అంతరాలయంలో అర్చకులు ఇత్తడి ప్లేట్లతో కానుకలను స్వీకరిస్తూ భక్తులను నిలువ దోపిడీ చేస్తూ దేవునికి, భక్తులకు శఠగోపం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారు అర్చకులు... వాడపల్లి వెంకన్న సన్నిధిలో లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోర్కెలు తీరేలా వెంకన్న సేవలో తరిస్తుంటారు. అయితే వారి ప్రస్తుత చర్యలు భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయి.. భక్తులకు దీవెనలుఅందించేచేతులేఅక్రమాలకు పాల్పడుతున్నాయి.. వెంకన్నసేవలోసామాన్య భక్తులకు పెద్దపీట వేయాల్సినవారు కేవలం డబ్బున్న, పళ్ళెంలో డబ్బులు వేసినవారి సేవలోనే తరిస్తున్నారు. వెంకన్న ఆలయంలో యధేచ్ఛగా నాలుగు చోట్ల పళ్ళేలు ఏర్పాటు చేసి.. అర్చకత్వం మాటున దందాలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. సామాన్య భక్తులు తమ కోర్కెలు తీరాలని ఎంతో భక్తితో 11 ప్రదిక్షణ తిరిగి రూ.200 టికెట్ కొని దర్శనానికి వచ్చినా.. పళ్ళెంలో డబ్బులు పడితేనే శఠగోపం తలమీదకి వస్తుంది. లేకపోతే పురుగుని చూసినట్లు చూస్తూ... జరుగు జరుగు అంటూ గెంటేస్తున్నపరిస్థితి. ఇలా కానుకలను పక్కదారి పట్టిస్తున్నారు. భక్తులు పళ్ళాల్లో వేసే కానుకలు స్వయంభూ వెంకన్న వెనుక గుట్టలు గుట్టలుగా పోస్తారు. స్థిరవారం విఐపి భక్తులు ఇచ్చే కొబ్బరికాయల చిప్పల మాటున బస్తాలలో అర్చకులులక్షలాది రూపాయల కానుకలు తరలిస్తున్నారు. ఈ తతంగాన్నిచిత్రీకరించేసీసీకెమెరాలు పనిచేయకపోవడం.. ఉపకమిషనర్‌కి వారం వారం కానుకల్లోలక్షలాదిగావాటాలువెళ్ళడంతోఈదందా సాగుతుంది..

**కాసుల పంట..**వాడపల్లి వెంకన్నకు ఉన్న వ్యవసాయ భూముల్లో పంట ఎలా పండుతుందో తెలియదు కాని.. అర్చకుల పళ్ళెం.. సిరులు కురిపించే అక్షయపాత్ర వాడపల్లి వెంకన్న ఆలయ గర్భగుడిలో కొలువై వుంది. హుండీలో పట్టనన్ని డబ్బులను పళ్ళెం తనలో ఇముడ్చుకుని అర్చకులకు తర'గని' ఆస్తిగా అర్చకుల కోర్కెలను తీరుస్తుంది. ఏడు వారాలు భక్తితో వెంకన్నను దర్శించి కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత భక్తులు వెంకన్నకు కానుకలు సమర్పిస్తారు. ఏ ఆలయంలోనైనా ఆలయ అధికారులు దగ్గరుండి హుండీలో వేయిస్తారు. అయితే వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాత్రం హుండీలు నామమాత్రం. భక్తుల కానుకలు హుండీలో వేద్దామన్నా.. మూలగా వెనక్కి హుండీలు ఉంటాయి. దీంతో హుండీలో కన్నా.. అర్చకులు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న అనధికార పళ్ళెంపైన పళ్ళెంలోనే కానుకలు లక్షల్లో పడుతున్నాయి. భక్తుల కానుకలు బస్తాల్లో బయటకు తరలి పక్కదారి పడుతున్నాయి..

**నియమాలు పక్కదారి..**ఆలయ నియమాల మేరకు అర్చకులు వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలు స్వీకరించరాదు. అర్చకులు స్వామివారి భూమిని పండించి వచ్చే ఫలసాయంలో మాత్రమే స్వీకరించాలి. అయితే అర్చకులు అక్రమంగా భక్తుల కానుకలు తీసుకువెళుతున్నారు. హుండీకి మించి సమాంతరంగా నాలుగు చోట్ల పళ్ళాలను ఏర్పాటు చేసి అనధికారికంగా భక్తులను తప్పుదోవ పట్టించి హుండీలో వేయాల్సిన కానుకలను తమ పళ్ళెంలోకి మళ్లించుకుంటున్నారు. ఈ అక్రమ దందాపై ఆలయ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. హుండీలోనే కానుకలు వేయాలని భక్తులకు సూచించే బోర్డు రాసిన అధికారులు ఈ తతంగం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఆలయ అర్చకుల ఈ దందాను మామూలుగా తీసుకుని వదిలేస్తున్నారు. ఎవరికి దక్కాల్సిన వాటాలు వారికి చేరుతుండటంతో ఈ విషయంపై ఎవరూ నోరు మెదపటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంపై ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ ని సూర్య బ్యూరో వివరణ అడుగగా కఠినంగా వ్యవహరిస్తామని.. సమూలంగా మార్పులు తీసుకువస్తామని, భక్తుల కానుకలు స్వామివారికి చెందేలా పరిరక్షణ చేస్తామని అన్నారు.

# బీసీ అభ్యర్థిని గెలిపించి తీసుకురండి

## - బీసీలు పార్టీకి వెన్నుముకగా చాటి చెప్పండి
## - చుండ్రుకు బాధ్యతలు అప్పగించిన బాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా పరిధిలో తుని, కాకినాడ అసెంబ్లీ సీట్లను బీసీలకు కేటాయించింది. అదేవిధంగా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం నియోజవర్గం కేటాయించింది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత చంద్రబాబు గురువారం ఉదయం పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గానికి సంబంధించి ఇన్చార్జిగా ఉన్న బీసీ నేత, శాసనమండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యానికి పార్టీలో కీలకమైన పొలిట్ బ్యూరోకు పంపించాము, అదేవిధంగా కాకినాడ జిల్లాలో రెండు సీట్లు బీసీలకు ఇచ్చాము, రామచంద్రపురం కూడా శెట్టిబలిజ సామాజికవర్గానికి ఇవ్వడం జరిగింది, రామచంద్రపురం నియోజవర్గాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండని ఆదేశించారు. బీసీలు వెనుకబడిన తరగతులు కాదు, పార్టీకి వెన్నెముక అని చాటి చెప్పేందుకే పార్టీ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు అధిక సీట్లు ఇచ్చిందని వెల్లడించారు. రామచంద్రపురం నియోజవర్గానికి సంబంధించి ప్రచారంతోపాటు అభ్యర్థిని గెలిపించే బాధ్యతను కర్సప మండలం విజయరాయుడుపాలెం, కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాంతాలకు ప్రాతినిధ్య వహిస్తున్న చుండ్రు వీర్రాజు చౌదరికి అప్పగించారు. ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీల్లోగా తనను పార్టీ కార్యాలయంలో కలవాలని చౌదరికి చంద్రబాబు సూచించారు. చంద్రబాబు తనకు బాధ్యతలు అప్పగించడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా వీర్రాజు చౌదరి తెలిపారు. పార్టీ ప్రచార విభాగం ప్రతినిధి హనుమంతు మాట్లాడుతూ చంద్రబాబుకు రామచంద్రపురంని గెలిపించి అప్పగించమన్నారు. ఖచ్చితంగా బీజేపీ, జనసేన సహాయం తీసుకుని బీసీ అభ్యర్థిని గెలిపించి కానుక అందజేస్తామని వెల్లడించారు. రామచంద్రపురంలో బీసీ అభ్యర్థి ప్రచారానికి చంద్రబాబు వచ్చి బీసీల పట్ల అభిమానాన్ని చాటుకున్నారని పార్టీ సీనియర్ నేత కటకంశెట్టి బాబీ వెల్లడించారు. చంద్రబాబు పర్యటనతో రామచంద్రపురం నియోజవర్గం టిడిపిలో జోష్ పెరిగింది. జనసేన కీలక నేతలు కూడా ప్రచారంలో విస్తృతంగా తిరుగుతున్నారని వీర్రాజు చౌదరి తెలిపారు.

# రాష్ట్ర విభజన హామీ అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

## -ఎంపీ అభ్యర్థి ఏపీ మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన హామీలు అమలు కావాలంటే దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఏపీ మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక రాజమండ్రి నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఇక చంద్రబాబు, వైఎస్ జగన్ వాళ్ల స్వార్ధం కోసం రాష్ట్రానికి అన్యాయం చేశారని మండిపడ్డారు. విభజన హామీలు అమలు కావాలి అంటేఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఆయన ఏపీలో తొమ్మిది గ్యారంటీల హామీతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సెక్యులరిజం బిజెపి మతతత్వానికి మధ్య పోటీ అన్నారు. మళ్లీ నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే దేశం తీవ్రంగానష్టపోతుందని హెచ్చరించారు. ఇక వైఎస్ జగన్, చంద్రబాబు ఇద్దరు జైలు, బెయిలు మధ్య ఉన్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ ప్రధాని అయిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదాపై మొదటి సంతకం చేస్తారని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తనతోపాటు పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని రుద్రరాజు కోరారు. ఈ సమావేశంలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ పరిశీలకులు మనోజ్ చౌహాన్, నిడదవోలు అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు, రాజమండ్రి అభ్యర్థి బోడా వెంకట్, జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్, కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం మురళీకృష్ణ, పి సి సి జనరల్ సెక్రటరీ ముళ్ల మాధవ్, చాగల్లు ప్రెసిడెంట్ బోనిగే రాంబాబు, తాళ్లపూడి ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు, పీసీసీ సభ్యులు గెడ్డం సాయిబాబా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు కొణిదెల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే నాగభూషణం వీరంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వై.సి.పి.పార్టీ విజయంలో
# అందరూ కీలకంగా వ్యవరించాలి
## -సర్పంచ్ పిట్టా రామారావు



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్:**వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే, పార్లమెంట్, అభ్యర్థులు విజయంలోప్రతీ కార్యకర్త కీలకంగా వ్యవహారించాలని సర్పంచ్ పిట్టా రామారావు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గురువారం పెద్దమట్టాపల్లి,పంచాయతీ పరిధిలోని, పెద్దమట్టపల్లి (నెహ్రూ కాలనీ గ్రామములో, ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి, పిట్టారామారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంతబాబు, మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. 2024 మే 13న జరగబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ప్రతీఒక్కరు స్టార్ క్యాంపెయినార్లుగా బయటకి వచ్చి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు. ఎక్కడికి వెళ్ళినా అధికార వై.సి.పి.కి ప్రజలు బ్రహ్మానందం పడుతున్నారని,భారీ మెజారిటీతో విజయం తధ్యమని ఆయన ధీమావ్యక్తంచేశారు. ఈ సమావేశంలో వరరామచంద్రాపురం, మండల ఉపాధ్యక్షుడు మాడి.ముత్యాలరావు,పెద్దమట్టపల్లి సచివాలయం కన్వీనర్ ఉయిక నాగేశ్వరరావు,ఎమ్ అర్జున్, రామవరంసచివాలయంకన్వీనర్ఆసులక్ష్మణ్‌రావు,సోడి. రాజబాబు, వార్డ్ మెంబర్ సున్నం సుబ్బయ్య,గొంది సాయి లక్ష్మి, ముఖ్యకార్యకర్తలు గుజ్జా రాజేశ్వరి, గొంది కనకదుర్గ, జి చేతన్య, సునీత,పండా బాబు, వినోద్, చిచ్చడి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ గడి బాపనమ్మ
# అమ్మవారి జాతర ప్రారంభం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రజల ఆరాధ్య దైవం మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు గురువారం ప్రారంభమైయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామ సమీపంలో కొలువైన మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహెూత్సవములు ఈ నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు 5 రోజులు పాటు నిర్వహించడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం బాపనమ్మ అమ్మవారికి మహాకుంభం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ ఆడ పడుచులతో సారె సమర్పణ, ఊయల సేవతో మహాచండి హెూమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలు 5 రోజులు పాటు ప్రత్యేక పూజలు, గరగ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహిస్తారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలే కాకుండా మైదాన ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు బాపనమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. తిరునాళ్ళు సందర్భంగా విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా దేవాలయం తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు సీతపల్లి పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారని రంపచోడవరం ధర్మ ప్రచార సేవా భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియ చేశారు.

## అన్నవరప్పాడు వెంకన్న సన్నిధిలో శ్రవణా నక్షత్ర యుక్త మాస కల్యాణోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఏప్రియల్ నాలుగో తేదీ గురువారం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారి ఆలయంలో సామూహిక మాస కల్యాణోత్సవం అంగ రంగ వైభోగంగా నిర్వహించబడినది. ఈ సందర్భంగా స్వామివారికి పిట్టల వేమవరం వాస్తవ్యులు నాగిరెడ్డి మురళీకృష్ణ ధనలక్ష్మి దంపతులు సుమారు రెండు లక్షల రూపాయల విలువైనటువంటి వెండి శంకు చక్రం మరియు జల్లెడలను కానుకగా సమర్పించారని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. విచ్చేసిన భక్తులకు ఆలయ అధికారులు అన్ని వసతులు కల్పించారు.

## వెంకన్న కళ్యాణానికి పందిరిరాట భూమిపూజ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవములు సందర్భంగా గురువారం పందిరిరాట భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పందిరిరాట భూమిపూజ నిర్వహించడంతో వెంకన్న కళ్యాణానికి అంకురార్పణ జరిగింది. అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చమురు నిక్షేపాల వెలికితీత నష్టపరిహార సొమ్ములను దోచేసిన ద్వారంపూడి

- తెలుగుదేశం పార్టీ తోనే బీసీల ప్రగతి
- జయహో బీసీ సమావేశంలో కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా సముద్ర తీర ప్రాంతంలో చమురు కంపెనీలు చేపట్టిన చమురు నిక్షేపాల వెలికితీత నష్టపరిహార సొమ్ములను ఐదేళ్ల కాలంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచేస్తూ మత్స్యకారులు మోసం చేసాడని, తెలుగుదేశం పార్టీ తోనే బీసీల ప్రగతి సాధ్యమని, కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గురువారం స్థానిక ఏటిమోగ ప్రాంతం నందు కొండబాబు జయహో బీసీ సమావేశం నిర్వహించారు. ఏటిమొగ ప్రాంతం నందు అడుగడుగునా స్థానిక ప్రజలు హారతులతో పూలతో బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు. వైసిపి పాలనలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మత్స్యకార నాయకులు బలసాడి రంగారావు, పెనుపోతు సూరిరావు, తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా సముద్ర తీర ప్రాంతంలో చమురు కంపెనీలు చేపట్టిన చమురు నిక్షేపాల వెలికితీత కారణంగా మత్స్యకారులకు అందవలసిన చమురు నిక్షేపాల నష్టపరిహార సొమ్ములను 1000 కోట్ల రూపాయలను, మత్స్యకారల శ్రమను కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి ఐదేళ్ల కాలంగా దోపిడీ చేసి మత్స్యకారలను మోసం చేసి, నేడు మరల %హాచీ+జ% సిస్మిక్ సర్వే పేరుతో చమురు కంపెనీల నష్టపరహార సొమ్ములను దోచేయడానికి కుట్రలు పన్ని ఉద్యమాలు పేరుతో మత్స్యకారుల మోసం చేసి %హాచీ+జ% నిధులను కాజేయడానికి మరలా ఎత్తులు వేసాడని,





బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు నేడు బీసీ వర్గాలకు అందవలిసిన నిధులను దారి మళ్లించి, బిసిలపై దాడులు చేస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో బీసీ ఉప ప్రణాళిక ద్వారా రూ. 50 వేల కోట్లును బీసీ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా రాయితీ రుణాలను అందించడం జరిగిందిని, అలాంటి పరిస్థితుల నుంచి నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ వారిని వంచించిన జగన్ రెడ్డి ఇప్పటికీ కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, వైసీపీ ఐదేళ్ల కాలంలో 74 మందికి పైగా బీసీ నాయకుల్ని క్రూరంగా నరికి చంపిన జగన్ రెడ్డి ముఠా మాయమాటలు నమ్మే పరిస్థితిలో జనం లేరని, మత్స్యకారులకు అందవలసిన నష్టపరిహార సొమ్ములను, మత్స్యకారుల శ్రమను దోపిడీ చేసిన నిధులను రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి నుండి కక్కించి మత్స్యకారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలసాడి రంగారావు, పినపోతు సూర్యారావు, వనమాడి ఉమా శంకర్, సంఘాని సత్తిబాబు, సంగాని చిన్ని, వనమాడి వీరబాబు, వనమాడి ధర్మారావు, 14 %డ% 15 డివిజన్ అధ్యక్షులు అంగాడి దుర్గారావు, అరదాడి శివ, చప్పిడి వెంకటేశ్వరరావు, నాయకులు కామాడి సుబ్బారావు, దోమ గోవింద్, పినపోతు రాము, మల్లాడి రాజు, మల్లాడి ఏడికొండలు, జనసేన నాయకులు సంఘాన్ని ఈశ్వరరావు, బిజెపి నాయకులు కొక్కిలిగడ్డ గంగరాజు, ఏటిమోగ గ్రామ పెద్దలు, మత్స్యకార నాయకులు, మహిళలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళడంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

-నేడు సాధించిన విజయాలు మనందరి ఉమ్మడి కృషి
-కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నూతన జిల్లా ఏర్పడి రెండేళ్లు పూర్తీ చేసుకున్నామని, జిల్లాలో ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళడం లో అధికారుల, సిబ్బంది తోడ్పాటు అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లో మూడో ఏడాదిలో అడుగు పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించినా కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, గత రెండేళ్లుగా తనతో పాటు కలసి పనిచేసిన అధికారులూ సిబ్బంది తోడ్పాటు, సమన్వయం సాధించడం ద్వారా జిల్లాకి మంచి గుర్తింపుని తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమం కానీ, మనం మన జిల్లాలో చేపట్టిన పనులు గానీ విజయవంతం అవడం నిదర్శనంగా అన్నారు. సమన్వయం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యం అవుతుందని , అందులో మీ సహకారం, పాత్ర కీలకం అని పేర్కొన్నారు. కొత్తగా జిల్లా ఏర్పడినప్పుడు మౌలిక సదుపాయాలు, మానవ వనరుల తదితర సమస్యలు ఉన్నా, దశల వారీగా వాటినీ అధిగమిస్తూ చక్కటి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ లో కూడా సమన్వయం సాధించడం అత్యంత కీలకం అన్నారు. పారదర్శకంగా , జవాబుదారీతనం కలిగి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ ఇదే విధమైన స్ఫూర్తితో పని చెయ్యాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, చక్కని మార్గదర్శకం ఉంటే జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళడం సాధ్యం అవుతుందని అనడానికి కలెక్టర్ మాధవీలత ఆధ్వర్యంలో సాధిస్తున్న పనీ తీరే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, జిల్లాలో బంగారు కొండ అనే కార్యక్రమం వినూత్న ఆలోచనలకు సృజనాత్మకత జోడించి విజయవంతంగా చేపట్టి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. గత నాలుగు సీజన్లలో ధాన్యం కొనుగోలు చేసి, రైతులకి భరోసా కల్పించడం, రీ సర్వే, నేడు ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో చక్కటి మార్గదర్శకం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఇతర జిల్లా అధికారులూ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐ.వి.వి ప్రసాద్‌కి బి.జె.పి పార్టీకి సంబంధం లేదు

-భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ముత్యాల రాంబాబు
-భారతీయ జనతాపార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉయికా రత్తయ్య



**వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం మండలం రేఖపల్లికి చెందిన ఐ.వి.వి ప్రసాద్, ఎన్.డి.ఏ. 11 మండలాల కోఆర్డినేటర్ గా తనును భారతీయ జనతా పార్టీ నియమించినట్లు ప్రకటించడం వాస్తవం కాదని,భారతీయ జనతా పార్టీకి,ఐ.వి.వి. ప్రసాద్ కు ఎటువంటి సంబంధం లేదని వారు స్పష్టంచేశారు. గురువారం పత్రికా ప్రకటన విడుదలచేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గతకొంతకాలంగా ఐ. వి.వి. ప్రసాద్, బి.జె.పి,పార్టీ కి వ్యతిరేక కార్యకలాపాలుచేస్తూఉంటే అతన్ని వరరామచంద్రాపురం,కమిటీ భారతీయ జనతా పార్టీ, తనను బాధ్యతలనుండి దూరం పెట్టడం,జరిగిందని వారన్నారు. అతన్ని ఎప్పుడో పార్టీ దూరం పెట్టగా ఇప్పుడు ఎన్. డి.ఏ. కోఆర్డినేటర్ అంటూ( సూర్య కాదు) పత్రికల ప్రకటనలో ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. సమావేశంలో భారతీయ జనతా పార్టీ వి ఆర్ పురం మండల కన్వీనర్ ముత్యాల రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు కడుపు రవణ, కడుపు రాజు, తుర్రం ఆదినారాయణ, ఉయిక రత్తయ్య, సన్యాసి మల్లయ్య, ఉయిక శంకర్, కండెల శివ, మడకం జానీ,సొంది నాగేశ్వరావు, మహిళా నాయకురాలు బుర్ర కామేశ్వరి ఒక పత్రిక ప్రకటనలో తెలియపరిచారు.

## స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలని ఆల్ ఇజ్ వెల్ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.కిషోర్ కుమర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో పర్యావరణ విద్యపై కార్యాచరణ ఆచరణాత్మక కార్యక్రమం స్థానిక శ్రీ రామకృష్ణ పాఠశాల, కాకినాడ నందు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉన్న ఈకో-క్లబ్ విద్యార్థులకు పర్యావరణం అనే అంశంపై చిత్రలేఖన, వ్యాసరచన మరియు నినాదాలు వ్రాయడం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలో ఉన్న 24 పాఠశాల నుంచి 319 మంది విద్యార్థులు పాల్గొన్ని చక్కటి ప్రతిభను కనపరచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆల్ ఇజ్ వెల్ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.కిషోర్ కుమర్ మాట్లడుతు స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మొక్కలు పెంచడం జీవితంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ రామకృష్ణ స్కూల్ కరెస్పాండెంట్ కె.ఎస్.ఎన్ శర్మ మాట్లాడుతూ పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె.మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. శ్రీ రామకృష్ణ సేవ సమితి అధ్యక్షుడు వి.ఎల్. గాంధీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు, పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ధరిత్రి నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కందుకూరి పాల్ రాజు మాట్లాడుతూ నీరు, నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, రోటరీ ఇంట్రాక్ట్ క్లబ్ చైర్మన్ పి.వి.సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు. రామకృష్ణ సేవా సమితి జాయింట్ సెక్రెటరీ కె.సతీష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్లు ఎన్.వీరభద్రరావు, కె.వి.చంద్రారెడ్డి, కిరణ్ కుమారి, డి.వి. రమణ, కె.వీరభద్రరావు. పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది.

## గొల్లప్రోలులో వర్తక సంఘాలతో వంగా గీత భేటీ





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్నంలో గురువారం నాడు పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి విమలా బాబ్జి గెస్ట్ హౌస్‌లో వైసీపీ నాయకుడు మొగలి బాబ్జి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుశెనగ మినపప్పు వర్తక సంఘం సభ్యుల బేటి కి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైయస్సార్ పార్టీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత రానున్న సార్వత్రిక ఎన్నికలలో వ్యాపార వర్తక సంఘాల కుటుంబసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని సమావేశంలో కోరారు. అలాగే సానుకూలంగా స్పందించిన గొల్లప్రోలు వర్తకు సంఘాల సభ్యులు పిఠాపురం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మొగలి బాబ్జి కాకినాడ ఎంపీ వంగా గీత విజ్ఞప్తి మేరకు వర్తక సంఘం సభ్యులు వైయస్సార్ పార్టీకి మద్దతు ప్రకటించారు. అంతకుముందు గొల్లప్రోలు మాజీ జెడ్పిటిసి గొల్లప్రోలు పంచాయతీ సర్పంచ్, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాము సూర్యారావును తన స్వగృహంలో కాకినాడ ఎంపీ వంగ గీత మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మినపప్పు వర్తక సంఘం అధ్యక్షులు గొల్లపల్లి గంగ, కేదారిశెట్టి వీరబాబు, కేదారిశెట్టి రమేష్, వర్తక సంఘం సెక్రెటరీ కీర్తి వెంకటరమణ, వేడుశెనగ వర్తక సంఘం అధ్యక్షులు కొసిరెడ్డి సూరిబాబు, అడప్ప సూరిబాబు తదితరులతోపాటు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు, చెక్కపల్లి దివాణం, బీసీ నాయకులు తేడ్లపు నాగేంద్ర, గొల్లప్రోలు నగర పంచాయతీ కౌన్సిలర్లు, వైఎస్ఆర్ పార్టీ క్యాడర్, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెద్దాపురం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రబీ 2023-2024 సీజనుకు గాను గురువారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రములు పెద్దాపురం మండలం నందు 15 ఆర్‌బికెల నందు ప్రారంభించడం జరిగిందని వ్యవసాయ అధికారి కె.సంజయ్ కుమార్ తెలిపారు. పెద్దాపురం రైతు భరోసా కేంద్రం నందు గల ధాన్యం కొనుగోలు కేంద్రమును హరి( రైతు శిక్షణ కేంద్రం ) ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. దీనిలో భాగంగానే అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రములను ఆయా గ్రామ వ్యవసాయ సహాయకుల, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది ఆధ్వర్యం లో ప్రారంభించడం జరిగినదని ధాన్యం తరలింపు నకు అవసర మైన వెహికిల్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఏ. ఓ ఆదేశించారు. ప్రతీ ధాన్య సేకరణ కేంద్రములో మంచినీరు అందుబాటులో ఉంచాలని మరియు ప్రతీ ఆర్‌బికె లకు ఇవ్వబడిన బేనర్స్ , ఫ్లెక్సీ లను ఆర్‌బికెల వద్ద విధిగా ఏర్పాటు చేయవలెను అని ఆదేశించారు. కావున మండలం లోని రైతు సోదరు లందరూ ధాన్యంకొనుగోలు కేంద్రములను వినియోగించు కోవాలని ఏవో తెలిపారు.

## బిజెపి ఎంపీ పురంధేశ్వరి ఓటమికై సిపిఐ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

-ఇండియా కూటమి గెలుపు అభివృద్ధికి మలుపు
-సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** దేశంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటమి గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేస్తుందని అదేవిధంగా చారిత్రక సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో బిజెపి ఎంపిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరి ఓటమికై సిపిఐ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఇండియా కూటమి తరుపున రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గా కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న బాలేపల్లి మురళీధర్ సిపిఐ కార్యాలయంకు రావడం జరిగింది. ఆయనకు జిల్లా, నగర పార్టీ సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం అనేవి కనుమరుగై పోతున్నాయని రోజురోజుకు నియంతృత్వం పెరిగిపోతుందని మతతత్వ బిజెపి మనుషుల్లో మధ్య విభజన తీసుకొస్తుందన్నారు. మైనారిటీలు దళితులు,వెనుకబడిన వర్గాల వారికి భద్రత ఉండాలన్న దేశం అభివృద్ధి జరగాలన్న రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి జరగాలంటే ఇండియా కూటమి గెలిపించాలన్నారు. జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులును గెలిపించాలని మధు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు , నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి సప్ప రమణ , కార్యవర్గ సభ్యులు చింతల పూడి సునీల్ , కే శ్రీనువాస్ , యడ్ల లక్ష్మి , సేపని రమణమ్మ , ఎం సాగర్ , ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ ద్వారా మహిళా ఓటర్లకు అవగాహన



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలో ముగ్గులు పోటీలు ద్వారా మహిళా ఓటర్లకు గురువారం అవగాహన కల్పించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళా సంఘాల సభ్యులకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు ఏ విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలో ముగ్గులు పోటీల ద్వారా మహిళ ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా రంగోలి పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ముగ్గులు పోటీల్లో సుమారు వందమంది మహిళలు వివిధ రకాల రంగులతో అదేవిధంగా జాతీయ పతాకం మూడు రంగుల జెండాతో అందర్నీ ఆకర్షించే విధంగా మంచి ముగ్గులు వేయడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ ప్రైజులు అందజేయాలని తహసీల్దార్ కు సబ్ కలెక్టర్ తెలియజేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు నిర్భయంగా నచ్చిన అభ్యర్థికి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరూ మీ గ్రామాలలో చుట్టుపక్కల మహిళలందరికీ నిర్భయంగా మీకు నచ్చిన అభ్యర్థులకు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు కార్డులకు దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆయన తెలిపారు. 53 రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అదేవిధంగా 59 సెక్టార్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు 1,44,570 మంది, 1,31,088 మంది పురుష ఓటర్లు ఉన్నారని, అదేవిధంగా థర్డ్ జెండర్ 15 మంది, 3,388 మంది వికలాంగులు, 1,561 మంది వృద్ధులు, 4,249 యువతీ యువకులు మొత్తం 11 మండలాల్లో 2 లక్షల 75 వేల 673 మంది ఓటర్లు 2024 మార్చి 26వ తేదీ నాటికి ఉన్నారని రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తహసీల్దార్ ఎ.కృష్ణ జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ బి.రాజు, ఐటీడీఏ పరిపాలనా అధికారి డి.ఎన్.వి.రమణ, సిడిపిఓ సంధ్యారాణి, సీనియర్ అసిస్టెంట్లు చెల్లాయమ్మ, ఇందిరా బాయి, వీఆర్వోలు గణపతి, పి.రవి, పి.శ్రీనివాసరావు, సత్యనారాయణ,యం.ఆనంద్, జి.ప్రభాకర్, రమాదేవి, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వడగాల్పులు, ఎండ తీవ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ పి.సరిత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎండ తీవ్రత, వడగాడ్పుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి. సరిత తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఎండల తీవ్రత పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. బాలింతలు, చిన్నారులు, వృ ద్ధులు ఎండ ఎక్కువ ఉంటే బయటకు వెళ్లొ ద్దని తెలిపారు. ఎవరైనా బయటకు వెళ్లా ల్సి వస్తే తలపై టోపీ/గొడుగు/తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలని పేర్కొన్నారు,ఎండ నుంచి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ వంటి పానీయాలను తీసుకోవాలని. ఆ సమయంలో తేనె వంటి తీపి పదార్థాలకు, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల మధ్య ఎండలో శారీరక శ్రమను పెంచే పనులు చేయొద్దని, తల తిరగడం, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తే వడదెబ్బగా గుర్తించి వెం టనే వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేశారు. వడదెబ్బ తగిలిన వ్యక్తి సాధారణ స్థితికి రాకుంటే వెంటనే శీతల వాతావరణం లో సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలిం చి చికిత్స అందించాలని డిప్యూటీ డిఎం హెచ్‌ఓ డాక్టర్ పి. సరిత తెలిపారు.

# ఒత్తిళ్ళు లేని సమాజం ఏర్పడేందుకు కృషి

## -ఏబీసీడీ హెూలీస్టిక్ వెల్నెస్ సంస్థ డాక్టర్ ఆశ్లేష



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మానసిక రుగ్మత, ఏవిధమైన ఒత్తిళ్ళు లేని సమాజం ఏర్పడేందుకు ఏబీసీడీ హెూలీస్టిక్ వెల్నెస్ సంస్థ కృషి చేస్తూందని డాక్టర్ ఈదల ఆశ్లేష, డాక్టర్ అడపా లక్ష్మీప్రకాశ్ అన్నారు. పిఠాపురం పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల వీధిలో డాక్టర్ అడపా లక్ష్మీప్రకాశ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏబీసీడీ హెూలీస్టిక్ వెల్నెస్ సంస్థ కేంద్రాన్ని డాక్టర్ ఆశ్లేష రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చేపట్టే సేవలను డాక్టర్ ఆశ్లేష, డాక్టర్ లక్ష్మీప్రకాశ్ వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కార్యక్రమానికి డాక్టర్ వరలక్ష్మి, మనఊరు-మనబాధ్యత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు కొండేపూడి శంకర్రావు, పురుహూతికా కళాపరిషత్ అధ్యక్షుడు ప్రసాద్ మాస్టర్, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు.

# సాగర్ స్కూల్ విద్యార్థిని నవోదయకు ఎంపిక



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక పురపాలక సంఘానికి చెందిన సాగర్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ చెందిన విద్యార్థిని గీశాల హేమ దుర్గ నవోదయకు ఎంపికైనట్లు స్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సత్యవేణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు గీసాల శ్రీను, బుజ్జి లు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును, ఉపాధ్యాయులను, ఆమె తల్లిదండ్రులు అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి తెలుపుతూ విద్యార్థిని హేమదుర్గ చదువు ల లోమరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

# సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల ప్రచారం,మార్గదర్శకాల ఉల్లంఘనలపై నిఘా వ్యవస్థ

-జిల్లా ఎన్నికల అధికారి అధ్వర్యంలో పర్యవేక్షణ
-సోషల్ మీడియా నోడల్ ఆఫీసర్ల నియామకం
- స్వచ్ఛంద నీతి నియమావళి అనుసరించాలి
- ప్రజా ప్రాతినిధ్యం చట్టం, 1951లోని సెక్షన్ 126 మేరకు చర్యలు
-కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ సి ఐ మార్గదర్శకాలు మేరకు ఎన్నికల సమయంలో సామాజిక మాధ్యమాల్లో,శాటిలైట్ ఛానళ్ళు,స్థానిక ఛానళ్ళలో ఎన్నికలకు సంబంధించినవిషయాలలోప్రవర్తన నియమావళి ఉల్లంఘన విషయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత తెలియ చేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో సోషల్ మీడియా నోడల్ ఆఫీసర్, ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే . మాధవీలత మాట్లాడుతూ, సోషల్ మీడియా 'ఎలక్ట్రానిక్ మీడియా' పరిధిలో చేసే ఎన్నికల ప్రసారాలకు సంబందించిన అన్ని రాజకీయ ప్రకటనలు ముందస్తు ధృవీకరణ పరిధిలోకి వస్తాయనీ, ఆమేరకు ముందుస్తు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా పోటీల్లో నిలిచే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు ఫారం-26లో తమ ప్రామాణికమైన సోషల్ మీడియా ఖాతాల వివరాలను అందించాల్సి ఉంటుందనీ తెలియ చేశారు. ఆమేరకు వాటిపై ఇప్పటికే రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించడం జరిగిందనీ, ఈ విషయంలో ఎటువంటి సందేహాలు నివృత్తి చేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ప్రచార ఖర్చులతో సహా రాజకీయ ప్రకటనల ఖర్చు, ఖాతాల నిర్వహణ ఖర్చు, కంటెంట్‌ను అభివృద్ధి చేయడం మరియు అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలో , ఖాతాలను నిర్వహించే ఉద్యోగుల జీతాలను కూడా పొందుపరచాల్సి వుంటుందన్నారు. అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు రాజకీయ ప్రకటనలను ఇంటర్నెట్ ఆధారిత మీడియా/సోషల్ మీడియా వెబ్‌సైట్‌లలో విడుదల చేయడానికి ముందు ముందస్తుగా ధృవీకరించాల్సి వుంటుందని, ఉల్లంఘనకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అభ్యర్థులు మరియురాజకీయపార్టీలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేసిన కంటెంట్‌కు మోడల్ ప్రవర్తనా నియమావళి మరియు సంబంధిత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు సూచనలు పరిధి మేరకు వర్తింప చెయ్యడం జరుగుతుందనీ అన్నారు.

**-" స్వచ్ఛంద నీతి నియమావళి అనుసరించాలి "**

ఇంటర్నెట్ మరియు మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఈసీఐతో సంప్రదింపులు జరిపి 2019 సాధారణ ఎన్నికలలో స్వచ్ఛంద నీతి నియమావళిని అంగీకరించాయనీ, సాధారణ & అసెంబ్లీ ఎన్నికలలో వాటినీ పరిగణన లోకి తీసుకోనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎన్నికల చట్టాలు&ఇతరఎన్నికలసంబంధిత సూచనలపై ఓటరుఅవగాహన ప్రచారాలను స్వచ్ఛందంగా చేపట్టడం జరుగుతుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు అధిక ప్రాధాన్యత మరియు అంకితమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ ప్రజా ప్రాతినిధ్యం చట్టం, 1951లోని సెక్షన్ 126 మేరకు ఎన్నికల చట్టాల ఉల్లంఘనలపై తెలుసుకునేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ మెకానిజంను అభివృద్ధి చేయటం జరిగిందనీ, ఆమేరకు సంభందిత వ్యక్తుల పై చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్ సీ సి సోషల్ మీడియా నోడల్ అధికారి ఎస్ డీ సి ఆర్. కృష్ణ నాయక్, ట్రైనీ ఎస్‌డిసిపి.సువర్ణ, డీఐపీఆర్వో శ్రీనివాస్, జిల్లా హార్టికల్చర్ అధికారి బి. సుజాత కుమారీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలు
## పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ పాత్ర కీలకం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ పాత్ర చాలా చాలా కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జే.నివాస్ పేర్కొన్నారు. కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ ఎన్నికలు-2024 కంట్రోల్ రూమును గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జే.నివాస్..రెవిన్యూ, ఎన్నికలు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టులు వెబ్ కాస్టింగ్, వివిధ మీడియా ఛానల్స్ లో ప్రసారమవుతున్న వార్తాంశాల పర్యవేక్షణబీ సువిధ కౌంటర్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇప్పటివరకు పొందిన అనుమతుల వాటి వివరాలు రిజిస్టర్లను తనిఖీ చేసి వివరాలను ఆరా తీశారు. అదేవిధంగా హెల్ప్ డెస్క్ ద్వారా ఓటర్లకు అందించే సదుపాయాలు, 1950 కాల్ సెంటర్ పనితీరు ఓటర్ జాబితాలో ఓటర్ వివరాలుబీ సీ-విజిల్ కౌంటర్ ఫ్లేయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్టీ) బృందాల పనితిరు, ఎఫ్ఎస్టీ వెహికల్ జీపీఎస్ మోనటరింగ్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జే.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విధానాన్ని పర్యవేక్షణ చేసే నిమిత్తం జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా జిల్లాలో ఎన్నికల అమలు తీరును తెలుసుకోవడంలో కంట్రోల్ రూమ్ పాత్ర చాలా చాలా కీలకమైనదని ఆయన తెలిపారు. మీడియా న్యూస్ ఛానెల్స్, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను నిరంతరం పరిశీలించి జిల్లాకు సంబంధించిన అంశాలను ముందుగానే గుర్తించి అధికార యంత్రంగాన్ని, రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో నిత్యం ప్రసారమయ్యే వివిధ వార్తాంశాలను సక్రమంగా పర్యవేక్షించాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర సరిహద్దులు జిల్లా సరిహద్దుల్లోని చెక్ పోస్ట్ ల వద్ద జరుగుతున్న తనిఖీని పరిశీలించేందుకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాపై ప్రజలకు సదుపాయం కల్పించే లక్ష్యంతో తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి హెల్ప్ డెక్స్ తో పాటు టోల్ ఫ్రీ నెంబర్-1950 కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల అభ్యర్థులు వివిధ ప్రచారాలకు అవసరమైన అనుమతు ఇచ్చేందుకు సువిధ కౌంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు నేరుగా దరఖాస్తు చేసుకుంటే ఆన్ లైన్ లో వెంటనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల జరిగే క్రమంలో వచ్చిన ఫిర్యాదులు పరిశీలించడానికి సీ-విజిల్ కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కౌంటర్ ద్వారా అందిన ఫిర్యాదులను ఫ్లేయింగ్ స్క్వాడ్ బృందాలకు సమాచారం అందించి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ జే.నివాస్ తెలిపారు.ఈ పరిశిలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కంట్రోల్ రూము ఇన్చార్జి డిప్యూటీ కలెక్టర్ డీ.భారతి, సమాచార శాఖ డీడీ డీ.నాగార్జన, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీ. బాబురావు, ఐటీ వింగ్ విభాగం అధికారి చంద్రశేఖర్, ఎన్ఐసీ.. ఎన్నికల డీటీ ఎం జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు
## ఆర్థిక సహాయం చేసిన డి.ఎస్.పి కే.లతా కుమారి



**పెద్దాపురల్ రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డి.ఎస్.పి కె లతా కుమారి పెద్దాపురం పట్టణానికి చెందిన యశ్వంత్ అనే విద్యార్థి ఏడో తరగతి చదువుతుండగా ఇటీవల తల్లి తండ్రి మరణించడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న డి.ఎస్.పి లతా కుమారి తన సొంత డబ్బులతో ఆ విద్యార్థికి స్కూల్ ఫీజు చెల్లించి తన ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వై రవికుమార్ వంగలపూడి సతీష్ తదితరులు ఉన్నారు.

# మిరియాల శిరీష అభ్యర్థిత్వాన్ని ధిక్కరిస్తే చంద్రబాబుని దిక్కరించినట్టే

## -మాజీ ఎంపీ సోడి రామయ్య



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలో టిడిపి పార్టీలోని కొందరు మిరియాల శిరీష అభ్యర్థత్వాన్ని వ్యతిరేకించడం పట్ల సోడెరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రెండవ జాబితాలో రంపచోడవరం నియోజకవర్గం టిడిపి జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మిరియాల శిరీషని ప్రకటించిన రోజు నుండి నియోజక వర్గంలో ఉన్నటువంటి కొంత మంధి వంతల రాజేశ్వరి అనుచరులు శిరీషపై వారి కుటుంబ సభ్యులు పై అనుచితంగా అర్థరహితంగా మాట్లాడడం పార్టీ సోషల్ మీడియా గ్రూప్ లలో విడియోలు పెట్టడం పేపర్ స్టేట్మెంట్ లు ఇవ్వటం మీటింగ్ లు పెట్టడం ఇవన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని వ్యతిరేకించడమే మరియు తప్పుపట్టడమే ఇటువంటి చర్యలు అన్ని పార్టీ క్రమశిక్షణ రాహిత్యమ్ మరియు పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాల క్రిందకు వస్తాయి ఇటువంటి కార్యక్రమాలు చేసి పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని పార్టీ క్రమశిక్షణ సంఘం చర్యలు తీసుకుని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని మాజీ ఎంపీ సోడే రామయ్య అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో 40 సంవత్సరాల తర్వాత యస్ టీ కోయ సామజిక వర్గానికి చెందిన పేద మధ్య తరగతి అంగన్వాడి టీచర్ అయినటువంటి మిరియాల శిరీష కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం కొంత మంది వంతల రాజేశ్వరి బజన చేసే వాళ్లకు నచ్చడం లేదు వాళ్ల వ్యక్తిగత ఆర్థిక రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం మిరియాల శిరీష గారిపై వారి కుటుంబ సభ్యులుపై తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. తప్ప మరొకటి లేదు నియోజకవర్గంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివాసీ సంఘాలు ఎంప్లాయిస్ యూనియన్ అందరూ మిరియాల శిరీష వెంట ఉన్నారని మాజీ ఎంపీ సోడే రామయ్య అన్నారు. ఈ పార్టీ వ్యతిరేక మీటింగ్ లు పెడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ పేపర్ స్టేట్మెంట్ ఇచ్చే వాళ్లకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ పదవులు ఎలా ఇచ్చారో అదేవిదంగా మిరియాల శిరీష కు రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడిగా ప్రకటించారు. ఈ విషయాన్ని అందరూ గ్రహించాలి. అదేవిధంగా బీజేపీ టీడీపీ జనసేన ఉమ్మడి అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయిన కొత్తపల్లి గీత పై కూడా ఈ వ్యక్తులు అనుచిత అర్థరహితమైన మాటలూ మాట్లడిస్తు తప్పుడు విష ప్రచారం చేయిస్తున్నారు. ఇవన్నీ తెలుగుదేశం పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఉమ్మడి పార్టీల పొత్తును తప్పు పట్టి పొత్తును ఇబ్బంది పెట్టే వ్యతిరేఖ కార్యక్రమాలు ఇలాంటి ఎన్ని మాటలూ కొద్ది మందితో మాట్లాడించిన కొద్ది మంది బజన చేసే వాళ్ళతో మీటింగ్ పెట్టినా ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు అయిన మిరియాల శిరీష ని కొత్తపల్లి గీత విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని అడ్డుకోలేరని వారి విజయం తథ్యం అని మాజీ పార్లమెంట్ సభ్యులు సోడే రామయ్య పత్రిక ముఖంగా పేర్కొంటూ తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవిస్తూ పార్టీ అధినేత నిర్ణయాన్ని ధిక్కరించి వ్యతిరేకించే వారందరినీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ నారా చంద్రబాబు నాయుడుని, లోకేష్‌ని వ్యక్తిగతంగా కలిసి నా వద్ద ఉన్న పూర్తీ నివేదికను అందజేసి నియోజకవర్గంకు సంభందించి ఎన్నికలకు ఎమ్ కార్యక్రమాలతో ఏ ఏ అంశాలతో ముందుకు వెళ్లాలని చర్చిస్తానని మాజీ పార్లమెంటు సభ్యులు సోడే రామయ్య తెలియచేశారు.

## ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో
## ప్రవేశానికై 21న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపరీక్షలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా లోని 02 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాల) శంఖవరం మరియు హంసవరం 2024-25 విద్యా సంవత్సరమునకు 6 వ తరగతి లో చేర్చు కొనుటకై తేదీ. 21.04-2024 (ఆదివారము) రాష్ట్ర వ్యాప్తముగా ప్రవేశపరీక్షలు నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏ మండలము లో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాలల యందే 21-04-2023 న ఉ.10-00 గం.ల నుండి 12.00 గం.ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు కోరబడుచున్నవని తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియములో నిర్వహించబడును. ఈ పాఠశాలలు సిబిఎస్ఈ కి అనుబంధముగా ఉన్నాయి. ఈ ఆదర్శ పాఠశాలలో బోధనామాధ్యము ఆంగ్లములోనే ఉండును. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు.తదుపరి ధరఖాస్తు చేయు అభ్యర్థుల సౌలభ్యం కొరకు ధరఖాస్తు తేదీ 31-03-2024 నుండి 06-04-2024 వరకు పొడిగించబడినది కావున అభ్యర్ధులు నెట్ బ్యాంకింగ్/క్రెడిట్/డెబిట్ కార్డులను ఉపయోగించి పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి జనరల్ నెంబరు కేటాయించబడును. ఆ జనరల్ నెంబరు ఆధారముగా ఏదేని ఇంటర్ నెట్ కేంద్రములో www.cse.ap .gov.in or https://apms.apcfss.in(onlineలో) ధరఖాస్తు చేసుకొనవలయునని మరిన్ని వివరముల కొరకు సంబంధిత ప్రిన్సిపల్ వారిని సంప్రదించ వలసినదిగా కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి పి.రమేష్ తెలియచేశారు.

# టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ సందడి చేసిన ఫ్యామిలీ స్టార్‌తో ఉగాది ఉమ్మడి కుటుంబం

## -ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో..!




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వైవిధ్యమైన కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ ఛానల్ జీ తెలుగు. ప్రతిరోజూ ఆసక్తికరమైన సీరియల్స్, వారాంతాల్లో సరికొత్త సినిమాలతో పాటు పండుగలకు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో అదిరిపోయే కార్యక్రమంతో వచ్చేస్తోంది. టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో..! నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. ఇక డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ను ప్రదర్శించారు. జీ తెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషా చావ్లా, దీప్తి మన్నె, అనిల్ వంటల పోటీలో పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ అలీ సంభాషణలు నవ్వులు పంచుతాయి. రెట్రో స్పెషల్ స్కిట్స్ లో ఎన్టీఆర్-సావిత్రిగా రాఖీ- ఐశ్వర్య, కృష్ణ-జయప్రదగా యశ్వంత్- సుస్మిత, కృష్ణంరాజు-జయసుధగా రఘు- గౌతమి, ఏఎన్నార్-శ్రీదేవిగా మనోజ్- సౌందర్య ప్రత్యేక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వేలు స్వామిగా బిత్తిరి సత్తి తనదైన శైలిలో పంచాంగం చెప్పి కడుపుబ్బా నవ్వించారు. ఆషికా పదుకొణె, తేజస్విని జుగల్బందీ డాన్స్ కాంపిటీషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. తదనంతరం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారు. ఆటలు, పాటలు, అల్లరి, అద్భుత ప్రదర్శనలు, సరదా సంబరాలతో సాగిన ఈ ఉగాది ప్రత్యేక కార్యక్రమాలని మీరూ తప్పక చూడండి.

## మలేరియా జ్వరాలు ప్రబలకుండా చూడాలి
## - ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వైద్యాధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి మండలం బోదులూరు, మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సూరజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మలేరియా జ్వరాలు ప్రబలకుండా గిరిజన గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి మలేరియా ఫీవర్లు సర్వే చేయాలని సూచించారు. అదేవిధంగా దోమలు నివారణ కొరకు మలేరియా స్ప్రేయింగ్ చేయించి పర్యవేక్షించాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. మలేరియా రక్త నమూనాలకు సంబంధించి కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని, అదేవిధంగా ఎవరైనా జ్వరాలతో వచ్చిన రోగులకు వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలన్నారు. ప్రతీరోజు ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది రోగులు వస్తున్నారు ఆయన ఆరా తీశారు. రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది ప్రమాదకర గర్భిణీలను గుర్తించింది, ఎంతమంది గర్భిణీ స్త్రీలు బర్త్ వెయిటింగ్ హాల్లో ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించడం జరిగింది. మారేడుమిల్లి గ్రామంలో వైద్యాధికారులకు నిర్మిస్తున్న వసతి గృహాలు, హెల్త్ బ్లాక్ యూనిట్ పనులను ఆయన పరిశీలించడం జరిగింది. అదేవిధంగా వైద్యాధికారుల వసతి గృహాలు, హెల్త్ బ్లాక్ యూనిట్లు పనులు వేగవంతంగా చేసి, భవనాలు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. ఐటీడీఏ పీవో వెంట ఏడియం అండ్ హెచ్ఓ జి. ప్రకాశం, వైద్యాధికారులు హరికృష్ణ, సంతోష్, రాణి శిరీష, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్, చైతన్య, అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రదీప్, భాను తదితరులు పాల్గొన్నారు

# టీడిపిలోకి భారీ చేరికలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు లిటరరీ క్లబ్‌లో గురువారం తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి పార్టీ నుండి తెలుగుదేశం లోకి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పెండ్యాల అచ్చిబాబు, కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయుడు, వాడపల్లి సర్పంచ్ గెల్లా ప్రసాద్, వాడపల్లి ఎంపీటీసీ -2 ఇంజేటి మౌనిక, దొమ్మేరు ఎంపీటీసీ -1 వాడవెల్లి సూరిబాబు తోపాటు నాయకులు అధిక సంఖ్యలో పార్టీలోకి చేరారు.

**-సొంతగూటికి కాకర్ల :** కాకర్ల నారాయుడు గతంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరపున మండల పరిషత్ అధ్యక్షులుగా కాకర్ల ఎన్నికయ్యారు.అప్పటినుండి వైఎస్ఆర్సిపి లో కొనసాగుతున్నారు. అయితే మరల కాకర్ల నారాయుడు తిరిగి సొంతగూటి అయిన తెలుగుదేశం పార్టీలో చేరడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కాకర్ల చేరికతో కొవ్వూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఐవో డా. కె.రత్నకుమార్ అన్నారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఐవో డా. కె.రత్నకుమార్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ రూరల్ మండల రెవిన్యూ అధికారి కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఐవో డా. కె.రత్నకుమార్, మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను డీఐవో డా. కె.రత్నకుమార్ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రెండు నెలలకు ఒకసారి నిర్వహించే డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీలోని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.ఈ సమావేశంలో గైనకాలజిస్ట్ డా. పి.సుజాత, జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆర్.ఇందిరా శ్రీశైలజ, పీడీయాట్రిషన్ డా. ఎం.కీర్తి ప్రియా, వి. వరలక్ష్మి, శివశక్తీ ఎన్.జి.ఒ, వి. అనిత, కారుణ్య చారిటబుల్ ట్రస్ట్, ఎన్.జి.ఒ, కే. సింహాద్రి, యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఒ,స్వచంద సంస్థ ప్రతినిధులు, ఎస్.అజయ్ పి.ఆర్.ఒ, సి.హెచ్.ఎస్.కె దుర్గదేవి, పిఠాపురం సీడీపివో, వి.మాధవి సీడీపివో, కాకినాడ, కె. కుమారి, సీడీపివో సూపర్వైజర్, పి. సత్యవతి, హెల్త్ఎడ్యుకేటర్, జి.రాంబాబు, హెల్త్ఎడ్యుకేటర్, కె.గోవింద్ హెల్త్ అసిస్టెంట్, ఎల్.శృతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.